
VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.,LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 17-09-2024 సంపుటి : 06 సంచిక : 357 పేజీలు : 8 వెల : రూ 3-00

# గతంలో ఐటీతో దేశంలో విప్లవాత్మక మార్పులు




### ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రివల్యూషన్ దిశగా అడుగులు
### గాంధీనగర్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో చంద్రబాబు



గాంధీనగర్,సెప్టెంబర్16 ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదని, 1991లో సంస్కరణలు వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత్ ఐటీ నిపుణుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఉంటున్నారని చెప్పారు. గతంలో ఐటీ ప్రవేశపెట్టి నప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవి. ఇవాళ విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయి. 2014లో రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రవేశపెట్టాం. విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలి. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. క్లీన్ ఎనర్జీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉంది. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉంది. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించినట్లు గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంది. నెడ్ క్యాప్ నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. ఏపీలో విన్-విన్నర్ విధానంలో భూ సమీకరణ జరుగుతుందని చంద్రబాబు తెలిపారు.

## ఇంధనరంగ అవకాశాలను అందిపుచ్చుకుంటాం
### గుజరాత్ ఇన్వెస్ట్‌మెంట్ మీట్‌లో చంద్రబాబు

గాంధీనగర్,సెప్టెంబర్16: సాంకేతికతలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్.. ప్రస్తుతం ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన ప్రధాని నరేంద్ర మోదీని కలిసి మాట్లాడారు. ఏపీలో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి అవకాశాలపై చర్చించేందుకు సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఇంధన రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ఆవశ్యకతలు వివరించడం ఎంతో ముఖ్యమన్నారు. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వినియోగ విధానంలో ప్రాథమిక మార్పులు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇవన్నీ సుసాధ్యం చేసేందుకు గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అవసరమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతికి ఎలాంటి ముప్పు లేదు
### వరదల ముప్పు లేకుండా రిజర్వాయర్ల నిర్మాణం
### నీటిని నిల్వ చేసుకునేలా ప్రణాళికలు
### మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి

విజయవాడ,సెప్టెంబర్16: బుడమేరు వరద ఉధృతికి ఎంతో మంది ప్రజలు ఇబ్బంది పడ్డారని మంత్రి నారాయణ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని ప్రాంతం మునిగిపోయిందని వైసీపీ అసత్య ప్రచారాలు చేసిందని.. రాజధాని పరిసర ప్రాంతాలకి ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణానికి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూడు వాగులని స్టోరేజ్ కెపాసిటీ పెంచుతున్నా మని.. అందులో భాగంగా కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్స్‌ను డిజైన్ చేస్తున్నామని తెలిపారు. వచ్చే రెండు నెలలో టెండర్లు వేసి పనులు ప్రారంభించి వచ్చే వర్షాకాలం లోపు పూర్తి చేస్తామని తెలిపారు. కెనాల్స్ కాకుండా ఇంకా రిజర్వాయర్స్‌ను కూడా డిజైన్ చేయటం జరుగుతుందన్నారు. ఎక్కువ వరద వస్తే రిజర్వాయర్స్‌కు పంపించటం జరుగుతుందన్నారు. ఇలాంటివి చేయటం వల్ల అమరావతి రాజధానికి ఎలాంటి ముప్పు ఉండదన్నారు. కరకట్టను నాలుగులైన్లతో గతంలో డిజైన్ చేశామన్నారు. ఐకాన్ బిల్డింగ్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని ఐఐటీ నిపుణులు నివేదిక ఇచ్చారన్నారు. ఃరాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ అనేది 80 శాతం పూర్తి చేయటం జరిగిందని చెప్పారు. రైతులకు కౌలు చెల్లింపు అనేది ఒకటి క్లియర్ చేయటం జరిగిందని.. ల్యాండ్ పూలింగ్‌పై డౌట్స్ ఉన్నాయని రైతులు అడిగారన్నారు. వాటిపై క్లారిటీ వస్తే భూములు ఇవ్వటానికి ముందుకి వస్తామని రైతులు మాట్లాడారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతి చాలా సురక్షితంగా ఉంది.. భవిష్యత్‌లో కృష్ణా నదికి 15 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా.. అనవసర ప్రచారం నమ్మవద్దు అన్నారు.. బుడమేరు వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవు.. కొండవీటి వాగు వల్ల కూడా ఇబ్బంది లేదన్నారు.. అమరావతి చాలా సురక్షితంగా ఉందన్నారు.. ఇక, కొండవీటి వాగు, పాల వాగులపై త్వరలో టెండర్లు పిలిచి పనులు చేస్తాం అన్నారు. కాగా, ఓవైపు కృష్ణానదిలో భారీ వరద.. బుడమేరు కాలువకు గండ్లు.. ఇంకోవైపు భారీ వర్షంతో విజయవాడ అతలాకుతలం అయిన విషయం విదితమే.. దీంతో.. అమరావతి రాజధానిపై కూడా కొంత ప్రచారం జరిగిన నేపథ్యంలో.. దానిపై క్లారిటీ ఇచ్చారు మంత్రి నారాయణ.

# నమో ర్యాపిడ్ రైల్ సహా వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించిన ప్రధాని మోదీ..



న్యూఢిల్లీ: నమో భారత్ ర్యాపిడ్ రైల్ సహా పలు వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. గుజరాత్ అహ్మదాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాగ్‌పూర్-సికింద్రాబాద్, కొల్హాపూర్-పుణే, ఆగ్రా క్యాంట్ ? వారణాసి, దుర్గ్-విశాఖపట్నం, పుణే ? హుబ్బళి, విశాఖపట్నం-రాయ్‌పూర్ సహా భుజ్-అహ్మదాబాద్ మధ్య తొలి మెట్రో రైలును ప్రారంభించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలిసారిగా వందే భారత్ మెట్రో రైలును భారతీయ రైల్వేశాఖ ప్రవేశపెట్టింది. ప్రారంభానికి ముందు ఈ రైలుకు నమో భారత్ ర్యాపిడ్ రైలుగా నామకరణం చేశారు. భుజ్ ? అహ్మదాబాద్ మధ్య 359 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 5.45 గంటల్లోనే గమ్యస్థానానికి చేరుకోనున్నది. రెండు నగరాల మధ్య టికెట్ ధర రూ.455 నిర్ణయించారు. ఈ మెట్రో రైలు గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తనున్నది. మార్గమధ్యలో అంజర్, గాంధీధామ్, భచౌ, సమాఖియాలీ, హల్వాడ్, ధృంగాధ్ర, విరామ్‌గామ్, చంద్లోడియా, సబర్మతి స్టేషన్లలో ఆగనున్నది. రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైలును తీసుకువచ్చింది. పట్టణ స్టేషన్ల మధ్య పనిచేసే సాంప్రదాయ మెట్రోలకు భిన్నంగా.. నమో భారత్ ర్యాపిడ్ రైలు అంతర నగర గమ్యస్థానాలను కవర్ చేస్తుంది. పట్టణ కేంద్రాలను చుట్టుపక్కల ప్రాంతాలతో కలుపుతుంది. ఈ రైలులో 2,058 మంది ప్రయాణించవచ్చు. 1,150 మందికి సీటింగ్ సదుపాయం ఉంటుంది. రైలులో సీటింగ్ కోసం కుషన్డ్ సీటింగ్ అమర్చారు. కోచ్‌లన్నింట్లో ఎయిర్ కండీషన్ ఉంటుంది. చూసేందుకు వందే భారత్ తరహాలో కనిపించినా.. రెండు చివర్లలో ఆటోమేటిక్ స్లైడింగ్ డోర్లు, ఇంజిన్స్‌తో వస్తుంది. రైలులో ప్రయాణానికి ముందు మాత్రమే ప్రయాణికులు టికెట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా.. ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో రూ.8వేలకోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని సీఎం భూపేంద్ర పటేల్, మంత్రులు ఘన స్వాగతం పలికారు.

## రాజకీయాలకు దూరంగా యూనివర్సిటీలు
### విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమిస్తాం: లోకేశ్

అమరావతి,సెప్టెంబర్16: ఏపీలో గత ఐదేళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దీనిలో భాగంగా రాజకీయాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. పరిశోధనపై దృష్టి సారించి, ర్యాంకింగ్స్ మెరుగు పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వర్సిటీలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28 చివరి తేదీ అని ఆయన తన ఎక్స్(ట్విటర్)లో తెలిపారు.

# విశాఖలో వందేభారత్ ప్రారంభం



### త్వరలోనే రైల్వేజోన్‌కు శంకుస్థాపన
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

విశాఖపట్నం,సెప్టెంబర్16(: విశాఖ రాయపూర్ (దుర్గ ) వందేభారత్ రైల్‌ను సోమవారం విశాఖ రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్‌గా విశాఖ - రాయ్‌పూర్ వందే భారత్ తిరగనున్నది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... విశాఖపట్నం మీదుగా నడిచే నాల్గో వందే భారత్ రైలు ఇదని చెప్పారు. రైల్వే ద్వారా దేశంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖలో మూడు వందే భరత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో పూర్తి కెపాసిటీతో నడుస్తున్న రైల్ విశాఖ- సికింద్రాబాద్ వందే భారత్ అని అన్నారు. ఇక విశాఖ- రాయాపూర్ వందే భారత్ మూడు రాష్ట్రాల నుంచి నడుస్తోందని వివరించారు. పూర్తిగా గిరిజన ప్రాంతాల్లో నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇదని తెలిపారు. పార్వతీపురంలో స్టాప్ ఏర్పాటు చేశామని అన్నారు. భారత దేశంలోని మూడు రాష్ట్ర రాజధానుల్లో ఈ ట్రైన్ ఆగుతుందని వివరించారు. 14లక్షల ఉద్యోగులు ఉన్న సంస్థ రైళ్లను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అతి త్వరలో విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమి పూజ చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇదిలావుంటే రైల్వేజోన్‌కు త్వరలోనే భూమిపూజ జరగనుందని తెలిపారు. దసరా తర్వాత మంచి రోజు చూసుకుని పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఉత్తరాంధ్ర రైల్వే జోన్ కోసం పదేళ్లుగా జరుగుతున్న ప్రయత్నాలకు సాకారం లభించిందన్నారు. వందే భారత్ స్లీపర్ రైళ్ళను నడిపి ప్రపంచానికి మేకిన్ ఇండియా కెపాసిటీ చూపిస్తామన్నారు. ప్రస్తుతం రైల్వేలు, పౌర విమానయాన సంస్థలు పోటీపడి పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇప్పటికే జోన్ హెడ్ క్వార్టర్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించింది. ముడసర్లోవ దగ్గర 52 ఎకరాలను రైల్వేశాఖ కు జిల్లా యంత్రాగం అప్పగించింది. రాష్ట్ర విభజన సమయంలో జోన్ అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు 2019 ఫిబ్రవరి 27న భారత ప్రభుత్వం ఈ జోన్ ఏర్పాటును ప్రకటించింది. విజయవాడ, గుంటూరు, గుంతకల్ రైల్వే డివిజన్లు ఇందులో భాగంగా ఉంటాయి. వాల్తేర్ డివిజన్‌తో కూడిన రైల్వేజోన్ ఇవ్వాలని ఉత్తరాంధ్ర ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఇంకా క్లిష్టంగానే బోట్ల తొలగింపు ప్రక్రియ
### కొత్తకొత్త ప్లాన్లతో బోట్లను తొలగించే ప్రణాళికలు

విజయవాడ,సెప్టెంబర్16: వరదల కారణంగా కొట్టుకొచ్చిన బోట్ల తొలగింపు పక్రియ కష్టతరంగా మారింది. ఇప్పటి వరకు ఎన్నో రకాలుగా బోట్లను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండాపోంది. అయిన్పటికీ ప్రయత్నాలను వీడటం లేదు. కొత్తకొత్త ప్లాన్లతో బోట్లను తొలగించేందుకు చూస్తున్నారు. కాగా.. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అటు కృష్ణా నది.. ఇటు బుడమేరు.. మరోవైపు మున్నేరు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. ఇక నీటి ప్రవాహ ధాటికి ఒడ్డున నిలిపిన భారీ పడవలు సైతం కొట్టుకొచ్చాయి. ఓ మూడు భారీ సైజు పడవలు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడ్డాయి. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ పడవలను తొలగించేందుకు ప్రభుత్వం అబ్బులు టీమ్‌ను ఏర్పాటు చేసింది. అబ్బులు టీమ్ ఈ పడవలను తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద పడవల తొలగింపు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బోటును ముందుకు లాగే పక్రియను ప్రస్తుతానికి సిబ్బంది నిలివేశారు. బ్యారేజీ వెనక ఉన్న సేఫ్టీ వాల్‌ను బోటు ఢీ కొడితే లాగడం కష్టమని నిపుణులు భావిస్తున్నారు. దీనితో కొత్త విధానం అమలు చేసేందుకు టీంలు సిద్ధమయ్యాయి. రెండు కార్గో బోట్లపై మూడు ఇనప గడ్డర్లను సిబ్బంది అమర్చింది. ఇనుప గడ్డర్లు కదలకుండా బోట్లకు వెల్డింగ్ చేశారు. నీటిలో మునిగి ఉన్న బోటుకు ఇనప గడ్డర్లకు రోప్ లాక్ చేసే విధంగా భారీ హుక్కులు ఏర్పాటు చేశారు. ఒక బోటును బ్యారేజ్ గేట్ల వైపు, మరో బోటును నది వైపు ఉంచి నీటిలో ఉన్న బోటుకు ఇనప రోప్ తగిలించి గడ్డర్లు లాక్ చేయాలని నిర్ణయించారు. ఆ బోట్ల సహాయంతో మునిగిన బోట్, గొల్లపూడి వైపు తీసుకెళ్లేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. మరోవైపు నదిలో చిక్కుకున్న పడవ నీటిలో మునిగిపోవడంతో రెస్క్యూకి ఆటంకం కలిగింది. లాగే కోద్దీ రోప్, క్రేన్‌పై బరువు పెరుగుతోంది

## ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహణ
### వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తింపు అందుకున్న పవన్

అమరావతి,సెప్టెంబర్16(ఆర్ఎన్ఎ): ఏపీలో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించారు. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఈ మేరకు రికార్డు ధ్రువపత్రాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ప్రపంచ రికార్డు నమోదైంది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని అన్నారు. ఇందులో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ వ్యాప్తంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏపీ ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున గ్రామ సభలను నిర్వహించడాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్‌ను సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడంఅతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేశాడు.

# సంపాదకీయం

మంగళవారం 17-09-2024

## దిగ్గజ తెలుగు నేతకు ఇచ్చే మర్యాద ఇదేనా ?

రాజకీయాలు పూర్తి స్వార్థంగా మారిపోయిన రోజులివి. వ్యక్తులకు, వారి త్యాగాలకు గుర్తింపు లేని రోజులివి. రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల నేతల గొప్పతనాన్ని గుర్తించని కాలమిది. మహామహుల విషయంలో మనం ఎందుకంత నిర్లక్ష్యంగా ఉంటున్నామో అర్థం కావడం లేదు. ఇలాంటి రాజకీయ పార్టీల నేతలను చూస్తేనే...అసహ్యం వేస్తోంది. తోటి మనుషులకు కనీసం మర్యాద ఇవ్వని కాలంలో ఉన్నాం. తాజాగా కమ్యూనిస్ట్ దిగ్గజ నేత సీతారాం ఏచూరి చనిపోతే ఇలాంటి పరిస్థితినే చూశాం. ఇతర రాష్ట్రాల్లో ఇలా జరిగివుంటే మనకు పెద్దగా ఇబ్బంది లేదా, పట్టింపు అవసరం లేదు. కానీ తెలుగు ముద్దుబిడ్డ, కమ్యూనిస్ట్ యోధుడు సీతారాం ఏచూరి మరణిస్తే తెలుగువారంతా వచ్చి..కన్నీరు కారుస్తారని అనుకున్నాం. ఓ జాతీయ పార్టీకి అగ్రనేతగా ఎదిగిన మన నేతను మనమే విస్మరించామా అన్న బాధ కలుగుతోంది. కేవలం సంతాప ప్రకటనలు విడుదల చేసిన నేతలు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. కనీసం ఢిల్లీ వెళ్లి నివాళి అర్పించా లన్న పట్టింపు ఏలకుండా పోయింది. లేదా ఏచూరి భౌతిక కాయం హైదరాబాద్ లేదా విజయవాడకు తెప్పించి ఘనంగా నివాళి అర్పించి ఉన్నా మన గౌరవం ఇనుమడించేది. కానీ అలాకూడా జరగలేదు. యూపిలో ములాయం సింగ్ మరణిస్తే లక్నోదాకా వెళ్లి నివాళులు అర్పించిన నేతలు సీతారాం ఏచూరి విషయంలో మాత్రం తీరని ద్రోహం చేశారనే చెప్పాలి. రాజకీయాలు వేరు. పార్టీలు వేరు. సిద్ధాంతాలు వేరు. పోరాటాలు వేరు. కానీ మనావత్వం అన్నది ఒకటి ఉందని గుర్తించడం లేదు. మనిషిగా ఏచూరి మహోన్నతుడు. అహరహం దేశం కోసం తపించిన వ్యక్తి. తన జీవితాంతం ఈ దేశం కోసం పరితపించిన మహానుభావుడు. వైద్య విద్యా బోధన కోసం తన దేహాన్ని దానం చేసి మరణానంతరం కూడా ప్రజా సేవలో పరితపించిన చిరస్మరణీయ స్ఫూర్తిదాయక నేతగా ఏచూరి నిలిచారని అని కొనియాడారు. నిజానికి దేశంలోనే గొప్ప నాయకుడిగా ఎదిగిన ఏచూరి. ఏచూరి మరణం ఒక రాజకీయ రంగానికే కాకుండా దేశ మేధో రంగానికే తీరని లోటు. ఆయన 72 ఏళ్లకే కాలధర్మం చెందడం వల్ల దేశంలోని కార్మిక, కర్షక రంగానికి తీరని లోటు. భావి తరాలకు గొప్ప స్ఫూర్తి ప్రదాత ఏచూరి. ఏచూరి లాంటి అతి కొద్దిమంది మాత్రమే తమ జీవితాలను సర్వం ప్రజల కోసమే త్యాగం చేస్తారని నిరూపించారు. మానవేతిహాసంలోని అన్నిరకాల శాస్త్రాలు, ధర్మాలు పరోపకారార్థం పాటుపడమని బోధిస్తున్నాయి. 'పరోపకారార్థం ఇదం శరీరం' అన్నారు. మనిషి మరణానంతరం అవయవ దానం నేటికాలంలో విశిష్టమైనది. ఒక వ్యక్తి అవయవ దానంతో 8 మందికి ప్రాణదానం చెయ్యొచ్చు. ఇచ్చిన మాట కోసం శిబి చక్రవర్తి తన శరీరాన్నే ఫణంగా పెట్టినట్లు పురాణాల్లో కథ. అలాగే ఓ పరమార్థం కోసం దధీచి తన వెన్నుముకనే అర్పించారు. అలాగే ఏచూరి కూడా వైద్య పరిశోధనల కోసం తన భౌతిక కాయాన్ని అప్పగించి చరితార్థుడు అయ్యారు. మరణానంతరం అయినా తమ శరీరంలోని అవయవాలను దానం చేయడం ద్వారా కొందరికైనా పునర్జన్మ ప్రసాదించవచ్చు. అవయవదానం అంటే మరణాన్ని గెలవడం. శరీర దానం అంటే? ఆ మరణాన్ని జయించడానికి అవసర మైన పరిశోధకులకు విజ్ఞానాన్ని ప్రసాదించడం. మొత్తం శరీరాన్నే వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం దానం చేయడం మరీ ఉత్తమం. అలా ఎంతమంది చేస్తున్నారు. జ్యోతిబసు దగ్గర నుంచి సీతారాం ఏచూరి వరకూ ఎందరో కమ్యూనిస్టులు మరణానంతరం తమ దేహాలను పరిశోధనలకు దానం చేశారు. ప్రజా పోరాటాల్లో బతుకుతూ,ప్రజాసేవ కోసం జీవితాలను త్యాగం చేసే మహానుభావులు చివరకు మరణానంతరం తమ దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితం చేస్తారు. ఇకపోతే సీతారామ్ సిద్ధాంతం వేరు కావచ్చు..ఆయన బాట వేరు కావచ్చు. కానీ నిస్వార్థ రాజకీయ వేత్త. అన్నింటికి మించి మన తెలుగువాడుగా..మానవతా విలువల ను అణువణువునా పుణికి పుచ్చుకున్న మహోన్నతుడు. అయినా మనకు సోయిలేకుండా పోయింది. ఆయన మరణాన్ని పెద్దగా లెక్కలోకి తీసుకోలేదు. తెలంగాణలో ఆయన చనిపోయిన రోజే ఇద్దరు ఎమ్మెల్యేల తన్నులాట పంచాయితీతో టీవీలు, ప్రసార మాధ్యమాలన్నీ ఆ వార్తలకే ప్రాధాన్యం ఇచ్చాయి. కనీసం అక్కడ ఓ మహానేత నిష్క్రమణ జరిగిందన్న జ్ఞానం రాజకీయ పార్టీలకు కూడా లేదు. తమ స్వార్థం కోసం వీరు వీధిన పడ్డారు. ఆ పార్టీల అధినేతలు కూడా వారిని పిలిచి మందలించాల్సింది పోయి..మిన్నకున్నారు. ఎపిలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. కేవలం సంతాప ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఒక్క చంద్రబాబు మాత్రం మరునాడు ఢిల్లీ వెళ్లి ఏచూరి భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులు ఎవరు కూడా పెద్దగా నివాళి అర్పించిన దాఖలాలు లేవు. బిజెపికి సిద్ధాంతపరమైన విభేదాలు ఉండవచ్చు. కానీ తోటి పార్లమెంటేరియన్, ఓ పార్టీ అగ్రనేత చనిపోతే వెళ్లి నివాళి అర్పించాలన్న సంస్కారం చూపించలేక పోయారు. ఇకపోతే ఢిల్లీలో కమ్యూనిస్ట యోధుడుసీతారాం ఏచూరికి పరిమిత సంఖ్యలోనే నేతలు నివాళు లర్పించారు. కమ్యూనిస్ట్ నేతులు, కొందరు విదేశీ కమ్యూనిస్ట్ ప్రముఖులు కూడా వచ్చి నివాళి అర్పించారు. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు సోనియా, చిదంబరం, జైరామ్ రమేశ్ వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఏచూరికి నివాళులర్పించారు.

# 45 మంది కార్పొరేటర్లు టీడీపీ గూటికి

నెల్లూరు, సెప్టెంబర్ 16, కష్టకాలంలో వారంతా పార్టీ వెన్నంటే ఉన్నారు అధికారంలోకి వచ్చేందుకు ఐదేళ్లపాటు తీవ్రంగా శ్రమించారు. గత ప్రభుత్వ లోపాలను ఎండగడుతూ.. అప్పటి అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడి కేసులు పెట్టించుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కష్టాలు నుంచి గట్టెక్కుతామని భావించారు. అయితే వారి ఆశలు అడియాశలవుతున్నాయి. గతంలో అధికార పార్టీలో ఉన్న వారంతా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలోకి వలస వస్తున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు కూడా వారి పెత్తనమే భరించాలా అని నాయకుల్ని నిలదీస్తున్నారు. ఇంతకీ ఆ పరిస్థితి ఎక్కడంటారా? నెల్లూరు జిల్లాలో గత అయిదేళ్లు వైసీపీ పెత్తనమే నడిచింది. జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలు వైసీపీ దక్కించుకుంది. నెల్లూరు నగరపాలక సంస్థలో ఉన్న 54 మంది కార్పొరేటర్లు వైసీపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే.. అప్పట్లో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అనేక సార్లు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు చేసి కేసుల పాలయ్యారు. ప్రత్యర్థుల వేధింపులు తట్టుకోలేక పలువురు సొంతూళ్లు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లి దాక్కోవాల్సి వచ్చింది.అలాంటి వారి ఎదురుచూపులు ఫలించి 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో తమకు మంచి రోజులు వచ్చాయని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అయితే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచిన ఆ పార్టీ నేతలు నిరాశనిస్పృహల్లోనే కనిపిస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సాయశక్తులా ప్రయత్నించిన తమకు సరైన గుర్తింపు లేదని వాపోతున్నారు. మరో పక్క వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు క్యూలు కడుతుండటం వారిని మరింత కలవరపరుస్తోంది.రాష్ట్రంలో అధికారం మారినప్పటి నుంచి అంత కాలం పెత్తనం చెలాయించిన వైసీపీ నేతలు పక్కచూపులు చూడటం మొదలుపెట్టారు. గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో టచ్‌లోకి వెళ్లి పార్టీ మారడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మంచి సమయం చూసుకొని అధికారికంగా సైకిల్ ఎక్కేందుకు ముహూర్తాలు సిద్ధం చేసుకున్నారు. అయితే పార్టీలో చేరేందుకు టీడీపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో మూడు నెలలపాటు ఎదురుచూపులు తప్పలేదు.ఇటీవలే ఇతర పార్టీ నేతలను ముఖ్యంగా వైసిపి నేతలను పార్టీలో చేర్చుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వైసీపీలో ఉన్న నేతలు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న 54 మంది కార్పొరేటర్లలో సుమారు 45 మంది పైగా తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. మరొక పక్క ఆర్యవైశ్య సంఘం నేత ముక్కాల ద్వారకానాథ్ కూడా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.ఇప్పటికే ఓసారి మంత్రి నారాయణ ద్వారా ద్వారకానాథ్ చేసిన ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయంట. ఏడు మంది కార్పొరేటర్లతో కలిసి ముక్కాల ద్వారకానాథ్ విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిశారు. చంద్రబాబు నాయుడుని కలిసి అనంతరం సోమవారం ఆయన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునే తంతు పూర్తవుతుందని సమాచారం. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తయ్యాయంటున్నారు. ఈ తతంగాలన్నీ తెలిసి జిల్లా తెలుగుదేశం శ్రేణులు తీవ్ర నిరాశకు లోనవుతున్నాయి. అంత మంది కార్పొరేటర్లను చేర్చుకుంటే ఆయా డివిజన్లలోని తమ పరిస్థితి ఏంటని టీడీపీ నేతలు వాపోతున్నారు.వైసిపికి కంచుకోటగా ఉన్న నెల్లూరు జిల్లాలో కూటమి అధికారంలోకి రావడంతో పరిస్థితి తారు మారవుతోంది. తమ హయాంలో చేసిన అక్రమాల నుంచి తప్పించుకోవడానికి.. వేధింపుల నుంచి బయటపడటానికి పార్టీ మార్పు శరణ్యమని వైసీపీ నేతలు భావిస్తున్నారు. అదే సమయంలో 40 శాతం ఓటు బ్యాంకు దక్కించుకున్న వైసీపీని పూర్తిగా బలహీనపర్చడానికి టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది.దాదాపు ఐదేళ్లపాటు నాటి అధికార వైసిపి నుంచి ఎన్నో అవమానాలు భరించి అక్రమ కేసులు పెట్టించుకుని.. అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని అతి కష్టం మీద పార్టీ జెండాను భుజాన మోసారు సింహపురి తమ్ముళ్లు.. ఎలాగైనా సరే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగు తమ్ముళ్లు రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఎన్నికల ముందు సర్వం ధారపోసి ఎలాగైనా సరే తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని కృషిచేశారు. కూటమి అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నా నేటికీ తమ్ముళ్లలో అధికారంలోకి వచ్చిన ఆనందం కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా నెల్లూరు సిటీ నియోజకవర్గం లో దారుణమైన పరిస్థితి కనిపిస్తుంది. పార్టీ కోసం శ్రమించిన ఎందరో తమ్ముళ్లు నేడు తీవ్ర అసంతృప్తిలో రగిలిపోతున్నారు. అధికారంలోకి వచ్చిన తమను పట్టించుకునే నాయకుడే కరువయ్యాడని ఆరోపిస్తున్నారుఓవైపు నగర ఎమ్మెల్యే, మంత్రి నారాయణ కార్యకర్తల కోసం తాను అనేక పనులు చేస్తున్నానని.. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం, అనేక పనులను చేసి పెడుతున్నానని చెబుతున్నా.. కొందరు నేతలు మాత్రం అసలు అధికారంలోకి వచ్చామా లేదా అనే సందేహంలోనే గడుపుతున్నారు. నగరంలో ఎలాంటి పనులు కావాలన్నా బూత్ స్థాయిలో గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని బట్టి మంత్రి ఆంతరంగీకులు పనులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందరు శ్రమిస్తేనే నారాయణకు 70 వేలకు పైగా మెజార్టీ లభించిందని, కానీ మెజారిటీ తగ్గిన చోట అక్కడి నేతలకు ఎలాంటి పనులు జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.మరోవైపు చేరికలపై కూడా టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు వైసిపిలో అధికారం అనుభవించిన పలువురు నేతలు అతి త్వరలోనే తెలుగుదేశం పోటీకి వస్తున్నారన్న సమచారంతో వారంతా కలవరం చెందుతున్నారు. అలాంటి వారంతా పార్టీలోకి వస్తే ఇంతకాలం అవమానాలు, అక్రమ కేసులను ఎదుర్కొన్న తమ పరిస్థితి ఏమిటని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం పూర్తిస్థాయిలో పున: పరిశీలించి చేరికల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

## ముంబై నటి జత్వానీ కేసులో నెక్ట్స్ ఎవరు



గుంటూరు, సెప్టెంబర్ 16, ముంబై సినీ నటి కాదంబరి జత్వానీ కేసు ఇప్పుడు ఏపీలో రాజకీయ సంచలనంగా మారింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఏపీ ప్రభుత్వం వేటు వేసింది. ముంబై నటి జెత్వానీ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఖాఖీ ఆంజనేయులు విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ ఫైల్‌పై సీఎం చంద్రబాబు తాజాగా సంతకం చేశారు. ఈ మేరకు జీవో నెంబర్లు 1590, 1591, 1592 విడుదల చేశారు. డీజీపీ నివేదిక ఆధారంగా ముగ్గురు ఐపీఎస్‌లపై వేటు వేశారు. కాగా, ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణను డీజీపీ సస్పెండ్ చేశారు.వైసీపీ హయాంలో ముంబయి నటి కాదంబరీ జత్వానీని తప్పుడు కేసులో అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ముగ్గురు ఐపీఎస్ అధికారులపై అభియోగాలున్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఓసారి విజయవాడ వచ్చి వెళ్లిన కాదంబరీ ఇటీవలే మరోసారి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని.. వైసీపీ నేత విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నిలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏకంగా ఐపీఎస్ అధికారులపైనే తీవ్రస్థాయిలో ఆరోపణలు రావడంతో డీజీపీ ద్వారకా తిరుమలరావు దీనిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఆయన ఆదేశాలతో విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు.. ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కాదంబరీ జత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై నమోదైన కేసు ఫైళ్లను పరిశీలించారు. కేసు నమోదు, దర్యాప్తులో అనేక లోపాలున్నట్లు గుర్తించారు. దీనిపై నివేదికను డీజీపీకి సమర్పించారు. ఈ క్రమంలో ముగ్గురు ఐపీఎస్‌లపైనా తాజాగా వేటు పడింది.అటు పోలీస్ డిపార్ట్ మెంట్ లో కూడా ఈ వ్యవహారం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఏకంగా ఇద్దరు అధికారులపై తాజాగా వేటు పడింది. మరో ముగ్గురు ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పోలీసులే ఈ కేసులో కీలక నిందితులుగా మారే అవకాశముంది. కాదంబరి జత్వానీ, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ మధ్య ఉన్న గొడవలో చివరకు పోలీసులు బలైపోతున్నారు. ఇప్పటికే ఇద్దరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ ఘటన జరిగినప్పుడు విజయవాడ ఏసీపీగా పనిచేసిన హనుమంతరావు, అప్పటి ఇబ్రహీం పట్నం సీఐ సత్యనారాయణను పోలీసులు తాజాగా సస్పెండ్ చేశారు. వారిద్దరూ ఈ కేసులో కీలకంగా మారారు. కాదంబరిపై కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు చేసిన తర్వాత.. ఆమె ఇంటరాగేషన్ లో హనుమంతరావు కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. ఆ కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఉన్న సత్యనారాయణ కూడా ముందూ వెనకా ఆలోచించకుండా అప్పటి ప్రభుత్వంలోని పెద్దలుచెప్పినట్టే చేశారనే ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలను ప్రాథమికంగా నిర్ధారించుకుని ఇద్దరిపై పోలీస్ డిపార్ట్ మెంట్ సస్పెన్షన్ వేటు వేసింది. గతంలో ఎప్పుడూ ఐపీఎస్ అధికారులు నేరుగా ఇలాంటి కేసుల్లో ఇరుక్కున్న దాఖలాలు లేవు. మొత్తానికి కాదంబరి వర్సెస్ కుక్కల విద్యాసాగర్ అనే కేసు.. చివరకు పోలీసుల మెడకు చుట్టుకుంది. ఏకంగా ముగ్గురు ఐపీఎస్ లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ ముగ్గురు వీఆర్ లో ఉన్నారు. త్వరలో ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని, వారిపై విచారణ కూడా జరిగే అవకాశ్వంంద్ ని అంటున్నారు.ఇప్పటికే ఈ కేసు విషయంలో ఓసారి విజయవాడ వచ్చి వెళ్లిన కాదంబరి, తాజాగా.. ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ కి వచ్చారు. తనపై తప్పుడు కేసులు పెట్టి, అరెస్ట్ చేసి, తనను ఇబ్బందులు పెట్టారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంతిరాణా టాటా, విశాల్ గున్నిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఇబ్రహీంపట్నం పోలీసులకు కంప్లయింట్ ఇచ్చారు. తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలసి ఆమె పోలీస్ స్టేషన్ కి వచ్చారు. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ తో పోలీసులే తప్పుడు ఫిర్యాదు ఇప్పించారని, అప్పటికప్పుడు కేసు నమోదు చేశారని అంటున్నారు జత్వానీ.

## ప్రకాశం బ్యారేజీ బోట్ల తొలగింపునకు మళ్లీ బ్రేక్...

విజయవాడ,సెప్టెంబర్ 16, ప్రకాశం బ్యారేజ్ దగ్గర బోట్ల తొలగింపు సవాల్‌గా మారింది. ఇప్పటికే మూడు విధాలుగా ప్రయత్నించినప్పటికీ.. అధికారులకు నిరాశే ఎదురైంది. బ్యారేజీకి ఏమాత్రం డ్యామేజ్ కాకుండా బోట్లను తొలగించాల్సి ఉంది. మరోవైపు వరద ప్రవాహం వస్తూ ఉండడం కూడా ఆపరేషన్స్‌కు అడ్డంకిగా మారుతోంది.ప్లాన్-ంలో భాగంగా 50 టన్నుల బరువు లేపే సామర్థ్యం ఉన్న రెండు భారీ క్రేన్లతో కలిపి లేపినా ఆ బోట్లు కదల్లేదు. దీంతో ప్లాన్ ం ఫెయిల్ అయింది. ఆ తర్వాత ప్లాన్ ఃలో భాగంగా ఎయిర్ బెలూన్స్‌ని రంగంలోకి దించారు. అయితే మునిగిన బోట్లు చాలా బరువు ఉండడం, వాటర్ లెవెల్ తగ్గిపోవడంతో ప్లాన్-ః కూడా ఫెయిల్ అయింది.

## వైఎస్ఆర్‌సీపీకి నాయకుల సమస్య

నెల్లూరు,సెప్టెంబర్ 16, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులుగా భూమన కరుణాకర్ రెడ్డి, రోజాలతో పాటు యాంకర్ శ్యామలను నియమించారు. ఈ నియామకాలు చూసి వైసీపీ నేతల్లో చాలా మంది ఆశ్చర్యం వేసింది. పెద్ద నోరున్న కొడాలి నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ సహా ఎంతో మంది నేతల్ని కాదని రాజకీయాల నుంచి విరమించుకుంటానని చెప్పి కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకున్న భూమన కరుణాకర్ రెడ్డికి చాన్సివ్వడం వెనుక ఏ కారణాలు ఉన్నాయో చాలా మందికి అర్థం కాలేదు. ఇక యాంకర్ శ్యామల పార్టీ తరపున మాట్లాడితే సీరియస్ గా తీసుకునేవాళ్లు ఎవరు ఉంటారని.. ఆమెకు మరో బాధ్యత ఇచ్చినా బాగుండేదన్న వాదన కూడా ఉంది. ఇక రోజాను ఒప్పించడానికి నగరిలో ఆమె చెప్పిన వారందర్నీ పార్టీ నుంచి తొలగించాల్సి వచ్చింది. అంటే వీళ్లను ఒప్పించడానికి కూడా వైసీపీ హైకమాండ్ ఎంతో కష్టపడిందన్న మాట. ఇరవై ఆరు జిల్లాలకు అధ్యక్షులు ఉన్నారో లేరో తెలియని పరిస్థితి ఉంది. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత జిల్లాలు, నియోజకవర్గాల్లో కనిపస్తున్న నేతలే కరవయ్యారు. దీంతో మందు జిల్లాల పార్టీ సారథుల్ని మార్చుకుని.. ఉన్న వారిని యాక్టివ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చివరికి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు పెద్దిరెడ్డి ని ఖరారు చేశారు. ఆయన ఎప్పుడో మూడు దశాబ్దాల క్రితమేకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేశారు. మళ్లీ ఇప్పుడు అదే పదవి అంటే ఆయన ఎంత ఉత్సాహంగా పనిచేస్తారో తెలియదు కానీ.. ఆయనను ఒప్పించడానికి కూడా తంటాలు పడాల్సి వచ్చిందని అంటున్నారు. ఇక నెల్లూరు .. కర్నూలు.. అనంతపురంసహా అన్నిజిల్లాల్లోనూ నాయకత్వ సమస్య ఉంది. కాస్త ప్రజల్లో పలుకుబడి ఉన్నవాళ్లను నియమించాలని జగన్ అనుకుంటున్నారు. వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయిన వారిలో సగంమందికిపైగా నియోజకవర్గాలకు వెళ్లడం లేదు. నియోజకవర్గాలు మారిన వారు.. తమకు పాత నియోజకవర్గాలలే కావాలని అంటున్నారు. పోటీ చేసిన నియోజకవర్గాల్లో పని చేయడం లేదు. ఆ విషయంలో జగన్ ఎలాంటి స్పష్టత ఇవ్వడంలేదు. ఒక్క జోగి రమేష్ కు మాత్రం మళ్లీ మైలవరం బాధ్యతలు ఇచ్చారు. మిగతా వారు తమ విషయంలో మళ్లీ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఏమీ సమాధానం రాకపోవడంతో పని చేసుకునేవారు కూడా కరవయ్యారు. అంతే కాదు.. అనేక మంది నేతలు అజ్ఞాతంలోకి వెళ్లారు. అధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లు గా మాట్లాడిన వాళ్లు, తిట్లు తిట్టిన వారు భయంతో దూరంగా ఉంటున్నారు.మరోవైపు వైసీపీ ద్వితీయ శ్రేణి క్యాడర్ అంతా ఇతర పార్టీల వైపు వెళ్తోంది. జగన్ పిఠాపురం పర్యటనకు వెళ్తే పట్టు మని రెండు వందల మందిని కూడా జన సమీకరణ చేయలేకపోయారని అంటున్నారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు వైసీపీ క్యాడర్ అంతా కూటమి పార్టీల్లో ఎక్కడ చోటు దొరికితే అక్కడ చేరిపోదామనుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పు?డు వ్యవహరించిన విధానంతో తాము ఎక్కడ ఇప్పుడు అధికార పార్టీకి టార్గెట్ అవుతామో అన్న భయంతోనే ఎక్కువ మంది పార్టీకి దూరమవుతున్నారు. అందుకే పార్టీని గాడిలో పెట్టుకోవాలంటే జగన్ చాలా కష్టపడాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.



# కోలుకోని.. విజయవాడ నగరం

విజయవాడ,సెప్టెంబర్ 16, విజయవాడ నగరాన్ని బుడమేరు వరద ముంచెత్తి సరిగ్గా 15రోజులైంది. విజయవాడ నగరం ఇప్పుడిప్పుడో వరద ముంపు నుంచి కోలుకుంటున్నా శివారు గ్రామాల్లో ముంపు వీడటం లేదు. సహాయక చర్యలు కూడా అందకపోవడంతో ఈ గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆగస్టు 31-సెప్టెంబర్1 వ తేదీల్లో బుడమేరు పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు బుడమేరు ప్రవాహానికి గండి పడటంతో విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తింది.ఆగస్టు 31 శనివారం అర్థరాత్రి సమయంలో బుడమేరుకు గండి పడింది. వెంటనే దిగువకు వరద పోటెత్తింది. గంటల వ్యవధిలో పొలాలను ముంచెత్తుతూ వరద పోటెత్తింది. సరిగ్గా 1వ తేదీ ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలను వరద ముంచెత్తింది.విజయవాడ నగర శివార్లలోని జక్కంపూడి గ్రామ పంచాయితీలో ఉన్న వైఎస్సార్ కాలనీకి మొదట వరద ప్రవాహం తాకింది. దానికి ఎగువున ఉన్న కవులూరు, పైడూరుపాడు గ్రామాలను ముంచెత్తుతూ వరద ప్రవాహం గంటల్లో దిగువకు చేరింది. వైఎస్సార్ కాలనీలో దాదాపు పదివేల కుటుంబాలకు జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో భాగంగా పునరావాసం కల్పించారు.దానిని అనుకుని పెద్ద ఎత్తున 2010 నుంచి నివాసాలు ఏర్పాటయ్యాయి. విజయవాడ నగరంలో అద్దెల భారం పెరగడంతో రూరల్ మండలంలో సొంతిళ్లకు ప్రాధాన్యత పెరిగింది. అంబాపురం గ్రామ పంచాయితీ పరిధిలో వేల సంఖ్యలో కాలనీలు ఏర్పాటయ్యాయి. జక్కంపూడి, అంబాపురం, పాయకాపురం ప్రాంతాల్లో బుడమేరు పరివాహక ప్రాంతాల్లో యథేచ్ఛగా నిర్మాణాలు జరిగాయి.బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు మూడు చోట్ల భారీగా గండి పడటం, ఆగస్టు 31 అర్థరాత్రి సమయానికి రెగ్యులేటర్ గేట్లను ఎత్తేయడంతో వరద ప్రవాహం దిగువకు ముంచెత్తింది. బుడమేరుకు సమాంతరంగా ప్రవహించే పాముల కాలువ మీదుగా రెండో వైపు వరద నుంచి జనావాసాల్లో ముంచెత్తిందివిజయవాడ పాతబస్తీ చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ నుంచి అంబాపురం వరకు రూరల్ మండలంలోని గ్రామాలను ఆదివారం రాత్రి రెండు గంటల్లోపే వరద ముంచెత్తింది. విజయవాడ నగరంలోకి వరద ప్రవాహం రావడానికి ఏడెనిమిది గంటల సమయం పట్టింది. ఈ సమయంలో అధికార యంత్రాంగం నిర్లిప్తంగా, ?ఉదాసీనంగా వ్యవహరించడంతో భారీ నష్టం వాటిల్లింది.ఆగస్టు 30-31వ తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు బుడమేరు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ నీరు కృష్ణానదిలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో ప్రవాహం వెనక్కి వచ్చి బుడమేరుకు రెండు వైపులా గండ్లు పడ్డాయి.బుడమేరుకు గండ్లు పడటంతో విజయవాడ వైపు ఉన్న రూరల్ మండలంలోని జక్కంపూడి, వేమవరం, షాబాద్, కొత్తూరు-తాడేపల్లి గ్రామాలకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి విజయవాడ నగరంతో రాకపోకలు నిలిచిపోయాయి. వేమవరం గ్రామ చెరువు వెంబడి నివాసాలు ఏర్పాటు చేసుకున్న యానాది కుటుంబాలు, కుమ్మరి కాలనీల్లోని వందల కుటుంబాలను వరద నీరు ముంచెత్తింది.దీంతో వారంతా సమీపంలో ఉన్న సెయింట్ బెనడిక్ట్ స్కూల్లో ఆశ్రయం పొందారు. గ్రామంలోని టీడీపీ నాయకులు వందలాది కుటుంబాలకు 12రోజులపాటు ఆహారం అందించారు. ఓ దశలో గ్రామంలో నిల్వలు లేవని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా అధికార యంత్రాంగం ఎలాంటి సాయం చేయలేదని గ్రామస్తులు



ఆరోపించారు. వరదలు తగ్గుముఖం పట్టిన తర్వాత ముంపులో సర్వం కోల్పోయిన వారికి రేషన్ పంపిణీ చేశారని చెబుతున్నారు. రూరల్ గ్రామాలకు రెండు వారాల పాటు రాకపోకలు లేకపోవడంతో ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో లేకుండా పోయాయి. విజయవాడ నగరంలో భాగమైన రూరల్ గ్రామాల ప్రజలను అధికార యంత్రాంగం పూర్తిగా విస్మరించింది. వెలగలేరు మొదలుకుని అంబాపురం వరకు ఉన్న గ్రామాలన్నీ విజయవాడ మీదే ఆధారపడి ఉంటాయి. శివారు గ్రామాలు కావడంతో పెద్ద ఎత్తున ఈ గ్రామాల్లో ప్రజలు నివాసం ఉంటున్నారు. వరద ముంపులో చిక్కుకున్న గ్రామాలకు నేటికి రాకపోకలు పునరుద్ధరణ కాలేదు.జక్కంపూడి ప్రధాన మార్గంలో రోడ్డుపై చేరిన వరద నీరు 15వ రోజు కూడా అలాగే ఉంది. పోలవరం కుడి కాలువ రిటైనింగ్ వాల్‌కు, జక్కంపూడి కొండకు మధ్యలో ఉన్న గ్రామం మొత్తం నీటి ముంపులోనే ఉండిపోయింది. రోడ్డుపై మూడు అడుగుల లోతులో నీరు ప్రవహిస్తోంది. పోలవరం కాల్వలోకి నీరు వెళ్లే అవకాశం లేకపోవడంతో వరద ముంపు అలాగే ఉండిపోయింది.వరద హెచ్చరికలు ఏమాత్రం లేకపోవడంతో విజయవాడ రూరల్ మండలంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. 31వ తేదీ సాయంత్రానికి బుడమేరు వరద వస్తుందని ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం చేసినా అందుకు తగ్గట్టుగా రెవిన్యూ, విజయవాడ కార్పొరేషన్ అధికారులు స్పందించలేదు. 1వ తేదీ అర్థరాత్రి రూరల్ మండల గ్రామాలను వరద ముంచెత్తింది.విజయవాడ పాతబస్తీ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే ఈ గ్రామాలను పోలీసులకు కూడా నిర్లక్ష్యం చేశారు. 12 అడుగుల ఎత్తున బుడమేరు ముంచెత్తడంతో జనం దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ వరద ప్రవాహం విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలకు చేరుకోడానికి గంటల సమయం పట్టింది.బుడమేరు పరివాహక ప్రాంతంలో ఉన్న రాజరాజేశ్వరిపేట, నందమూరి నగర్, ఇందిరా నాయక్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, కొత్తగా వెలసిన అంబాపురం పంచాయితీ పరిధిలోని కాలనీలకు వరద ముంచుకొస్తోందనే సమాచారమే ప్రభుత్వం నుంచి చేరలేదు. అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 31వ తేదీ సాయంత్రం వరద రావొచ్చనే హెచ్చరికలు మాత్రమే చెప్పారని, ఇళ్లలోకి వరద వస్తుందనే సమాచారం లేకపోవడంతో సర్వం కోల్పోయామని బాధితులు చెబుతున్నారు.దీంతో కట్టుబట్టలతో మిగిలామని, పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని చెబితే జాగ్రత్త పడేవారిమని బాధితులు వాపోతున్నారు.వరద ముప్పును నివారించడంలో అధికార యంత్రాంగం ఘోర వైఫల్యమే భారీ నష్టానికి కారణమైంది. 31వ తేదీ వరదల్లో చిక్కుకున్న అంబాపురం గ్రామం నుంచి బయటకు వచ్చేందుకు ప్రైవేట్ పడవల్ని ఆశ్రయించి ప్రమాదానికి గురైనట్టు స్థానికులు చెప్పారు. 20-25మంది ఒకే పడవలో ఎక్కడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో పడవ బోల్తా పడి పలువురు గల్లంతైనట్టు అంబాపురం గ్రామస్తులు చెబుతున్నారు. వీరిలో ఓ మహిళతో పాటు చిట్టినగర్‌కు చెందం?న తండ్రి కుమారులు ఉన్నారని ఆ విషయంల వెలుగు చూడలేదని తెలిపారు .సెప్టెంబర్ 1వ తేదీ అర్థరాత్రి రెండు గంటల సమయంలో ఒక్కసారిగా వరద నీరు చుట్టుముట్టడంతో కొత్తూరు తాడేపల్లి ప్రధాన రోడ్డులో ఉంటున్న పలు కర్మాగారాల్లో పనిచేసే బీహార్ కార్మికులు తలో దిక్కుకు పారిపోయారు. కొందరు వరదల్లో కొట్టుకుపోయినట్టు స్థానికులు చెబుతున్నారు. వరద వచ్చిన తర్వాత మంగళవారం వరకు తమ వైపు అధికారులు ఎవరు చూడలేదని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం విజయవాడ నగరంలో చేపట్టిన వరద సహాయక చర్యల్లో ఒక్కవంతు కూడా గ్రామీణ ప్రాంతాలకు అందించలేదని చెబుతున్నారు. విజయవాడ కార్పొరేషన్ చేపట్టిన సహాయక చర్యల్ని నగరానికి పరిమితం చేయడంతో పక్షం రోజుల తర్వాత కూడా రూరల్ గ్రామాల్లో దయనీయమైన పరిస్థితులు నెలకొన్నాయి. కృష్ణానదికి ఎగువ నుంచి వరద ప్రవాహం వస్తుడంటంతో లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించిన యంత్రాంగం బుడమేరు ముప్పును పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కార్పొరేషన్, రెవిన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే ఈ విపత్తుకు అసలు కారణమనే ఆరోపణలు ఉన్నాయి.

# భారీగా తగ్గనున్న లిక్కర్ ధరలు

రాజమండ్రి, సెప్టెంబర్ 16, ఏపీలోని మందు బాబులకు త్వరలోనే ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. ఇన్నాళ్లు మద్యం ధరలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్న వారికి బిగ్ రిలీఫ్ దక్కనుంది. అవును.. ఏపీలో మద్యం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.ఆంధ్రప్రదేశ్ నూతన మద్యం పాలసీపై కసరత్తు దాదాపు ముగిసింది. 2014 నుంచి 2019 మధ్య అమల్లో మద్యం పాలసీని అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మద్యం పాలసీ అమల్లోకి వస్తే మందు బాబులకు రిలీఫ్ దక్కనుంది. అటు ఎన్నికల సమయంలోనూ తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు ప్రకటించారుకొత్త లిక్కర్ పాలసీ అమల్లోకి వస్తే.. మద్యం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కంటే తక్కువగా మద్యం ధరలు ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీని అధ్యయనం చేసినట్టు తెలుస్తోంది.అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు ఏపీలో అమలవుతున్న మద్యం పాలసీ సెప్టెంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీపై కూటమి ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. అతి త్వరలోనే దీనిపై ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది.కొత్త పాలసీపై ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. 17వ తేదీన కేబినెట్ సబ్ కమిటీ ఆఖరి సమావేశం జరగనుంది. ఈ నెల 18న జరిగే కేబినెట్ భేటీలో కొత్త లిక్కర్ పాలసీ ప్రతిపాదనలను ఉంచాలని సబ్ కమిటీ నిర్ణయించింది. కేబినెట్ ఆమోదం తర్వాత కొత్త పాలసీని ప్రకటించే అవకాశం ఉందిగత ప్రభుత్వం మద్యం విధానాన్ని పూర్తిగా అస్తవ్యస్తంగా చేసిందని.. కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సొంత ఆదాయం పెంచుకునేందుకే మద్యం విధానం రూపొందించారని ఆరోపించింది. గత ప్రభుత్వ మద్యం విధానం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని.. అందుకోసమే కొత్త లిక్కర్ పాలసీ ఏర్పాటు చేస్తున్నామని కూటమి నేతలు చెబుతున్నారుగత ప్రభుత్వం మద్యం విధానాన్ని పూర్తిగా అస్తవ్యస్తంగా చేసిందని.. కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సొంత ఆదాయం పెంచుకునేందుకే మద్యం విధానం రూపొందించారని ఆరోపించింది. గత ప్రభుత్వ మద్యం విధానం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని.. అందుకోసమే కొత్త లిక్కర్ పాలసీ ఏర్పాటు చేస్తున్నామని కూటమి నేతలు చెబుతున్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డికే కమలం పగ్గాలు

తిరుపతి, సెప్టెంబర్ 16, ఏపీ ప్రభుత్వ భాగస్వామి బీజేపీ? భవిష్యత్ రాజకీయాలకు పక్కా స్కెచ్ వేస్తోంది. రాష్ట్రంలో బలపడాలని ఆశిస్తున్న కమలనాథులు? కీలకమైన రెడ్డి సామాజికవర్గంపై ఫోకస్ చేశారంటున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలంటే రెడ్డిల మద్దతు అవసరమని భావిస్తున్న కాషాయదళం? మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని రంగంలోకి దింపాలని చూస్తోందని టాక్ వినిపిస్తోంది. రాయలసీమకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి.రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు రాజకీయాలకు కాస్త దూరంగా వ్యవహరిస్తూ వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి? పార్లమెంట్ ఎన్నికల ముందు బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చారు. రాజంపేట నుంచి లోక్‌సభకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒకవేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యేవారని? కానీ, ఫలితం వేరేలా వచ్చినందున ఆయన సేవలను పార్టీకి వాడుకోవాలని చూస్తున్నారని చెబుతున్నారు.ప్రస్తుతం ఏపీ బీజేపీ చీఫ్‌గా ఉన్న పురందేశ్వరి స్థానంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏపీ బీజేపీ చీఫ్ బాధ్యతలు అప్పగించాలని కలమనాథులు ప్లాన్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పురందేశ్వరి పదవీకాలం త్వరలో పూర్తికానుండటం? ప్రస్తుతం ఆమె ఎంపీగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయంగా కిరణ్‌కుమార్‌రెడ్డికి అవకాశమివ్వాలని చూస్తున్నారని అంటున్నారు. పైగా కిరణ్‌కుమార్‌రెడ్డి సొంత సామాజికవర్గాన్ని ఆకట్టుకోవాలని ఇప్పటికే ప్లాన్ చేస్తున్న బీజేపీ? కిరణ్‌కు ఇష్టం లేకపోయినా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలనే పట్టుదల ప్రదర్శిస్తున్నట్లు చెబుతున్నారు.ఏపీ రాజకీయాల్లో కులాల ప్రభావం ఎక్కువ. ఒక్కో సామాజికవర్గం ఒక్కో పార్టీతో ర్యాలీ అవుతుంటుంది. కమ్మ సామాజికవర్గం టీడీపీతోను, కాపులు జనసేనతోను, రెడ్డిలు వైసీపీకి మద్దతుగా ఉంటారనే ప్రచారం ఉంది. ఐతే గత ఎన్నికల్లో రెడ్డి సామాజికవర్గం అసంతృప్తితో వైసీపీకి దూరం జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన రెడ్డి సామాజికవర్గం? 2024లో దూరం జరగడం వల్ల ఆ సామాజికవర్గం ప్రభావం ఎక్కువగా ఉండే రాయలసీమలో వైసీపీ ఘోరంగా దెబ్బతిన్నదని అంటున్నారు.రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 50కి పైగా నియోజకవర్గాలు ఉండగా, కేవలం ఏడు చోట్లే వైసీపీ గెలిచింది. దీంతో రెడ్డిల్లో అసంతృప్తిని క్యాష్ చేసుకోవాలని చూస్తున్న బీజేపీ?. కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించాలని చూస్తోందంటున్నారు. రెడ్డి సామాజికవర్గం బీజేపీతో చేతులు కలిపితే.. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగొచ్చని బీజేపీ వ్యూహంగా చెబుతున్నారు.ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే బీజేపీకి రెడ్డి సామాజికవర్గం నాయకత్వం వహించేది. రాష్ట్ర విభజన తర్వాత బీజేపీకి నలుగురు నేతలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తే అందులో ఇద్దరు కాపు, ఇద్దరు కమ్మ సామాజికవర్గ నేతలు? దీంతో ఈ సారి రెడ్డి సామాజికవర్గం నేతలకు అవకాశం ఇవ్వాలని బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచిస్తోందంటున్నారు. అదేసమయంలో ఇప్పటివరకు అధ్యక్షులుగా పనిచేసిన వారంతా కోస్తా ప్రాంతానికి చెందిన నేతలే? ఈ పరిస్థితుల్లో ఇటు సామాజిక న్యాయం, అటు ప్రాంతీయ సమీకరణలతో రాయలసీమకు చెందిన రెడ్డి నేతను బీజేపీ అధ్యక్షుడిని చేయాలని ప్లాన్ చేస్తోందంటున్నారు.ఆ వర్గంలో బలమైన నేతగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి అయితే తమ వ్యూహం ఫలిస్తుందని బీజేపీ పెద్దల ఆలోచనగా చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సేవలను ఏ విధంగా వాడుకోవాలనే అంశంపైనా బీజేపీ దృష్టిపెట్టిందంటున్నారు. పురందేశ్వరి నాయకత్వంలో టీడీపీతో పొత్తు కుదరడంతోపాటు 8 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో గెలవడాన్ని చాలా ప్రాధాన్యంగా తీసుకుంది పార్టీ. ఆమెను రాష్ట్ర పార్టీ చీఫ్‌గా తప్పిస్తే మరో కీలక బాధ్యత అప్పగించొచ్చని అంటున్నారు. మొత్తానికి రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలనే ఆలోచనతో బీజేపీ పెద్ద స్కెచ్చే వేస్తోందంటున్నారు.



# పెద్దిరెడ్డిని సైడ్ చేసినట్టేనా

కర్నూలు, సెప్టెంబర్ 16, రాయలసీమలో వైసీపీకి అంతో ఇంతో మర్యాద నిలిపిన జిల్లా అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా అని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు రెండు ఎంపీ స్థానాలు గెలిచిన జిల్లా చిత్తూరు ఒక్కటే.. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిస్తే అందులో ఇద్దరు ఈ జిల్లా నుంచే గెలిచారు. ఇక జిల్లా నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఫ్యామిలీ వారే.. పుంగనూరు నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు మెజార్టీలు గణనీయంగా తగ్గినా గట్టెక్క గలిగారు. రాజంపేట ఎంపీగా గెలిచిన మిధున్‌రెడ్డి కూడా పెద్దిరెడ్డి వారసుడే.జగన్ అధికారంలో ఉన్న అయిదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం ఒక రేంజ్లో నడిచింది. రాయలసీమ జిల్లాల్లో అనధికార సీఎంగా ఆయన చెలామణి అయ్యారు. అలు ప్రభుత్వంలో నెంబర్ టూగా ఫోకస్ అయ్యారు. అలాంటాయనికి జగన్ జిల్లాలో ఊహించని షాక్ ఇచ్చారు. నిజంగా పార్టీ పునర్మిణాంపై దృష్టి సారించారో? లేకపోతే ఇంకే లెక్కలు వేసుకున్నారో కాని జిల్లాలో పరాజయం పాలైన నేతలకు పార్టీలో కీలక పదవులు కట్టబెట్టారు. తన నమ్మిన బంటు అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఇప్పటికే రాష్ట పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చి సొంత పార్టీలోనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉండవల్లి ప్యాలెస్‌లో చిత్తూరు జిల్లా నాయకులతో భేటీ అయిన జగన్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండమని అదేశాలు ఇచ్చారంట. జిల్లా వైసీపీ శ్రేణులతో పెద్దాయనగా పిలిపించుకునే పెద్దిరెడ్డికి అది మింగుడుపడటం లేదంటున్నారు. జగన్ లెక్కల వెనుక కారణమేంటని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయి. పెద్దిరెడ్డి అనుచరులను టార్గెట్ చేసుకుని వారి వల్ల ఓటమి పాలయ్యామని జగన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారంట జిల్లా నేతలు.జిల్లాలోని దాదాపు ప్రతి నియోజకవర్గంలో పెద్దిరెడ్డికి సొంత కేడర్ ఉంది. సొంత పార్టీలో తనకు నచ్చని నేతలను ఓడించడానికి పెద్దిరెడ్డి తన సైనాన్ని ఉపయోగించారన్న ఆరోపణలున్నాయి. ఆ క్రమంటో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డి అనుచరుడు అయిన ఎర్రవారిపాల్యం మండలానికి చెందిన ఎమ్మార్సీ రెడ్డి అనే నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఆయన ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా పనిచేసాడని అరోపించారు. అయితే ఆ నాయకుడు పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ పెద్దిరెడ్డితో కనిపిస్తుండటం విశేషం. నగరి నియోజకవర్గంలో రోజా కంటే ముందు నుంచి పార్టీలో ఉంటు పార్టీ కోసము పనిచేసిన కేజే కూమార్ ,అయన భార్య నగరి మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు అయిన ఎమ్మెల్సీ భరత్ ప్రకటన విడుదల చేశారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో కేజే కుమార్ భార్య నగరి మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేశారు. అదే సమయంలో పలుసార్లు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో వారు అరెస్టయ్యారు. అయితే 2019 తర్వాత రోజా వారిని పట్టించుకోవడం లేదని విమర్శలు వచ్చాయి. కుటుంబ పెత్తనము జరుగుతుందని అసమ్మతి



నాయకులు విమర్శించారు.రోజాకు టికెట్ ఇవ్వవద్దని డిమాండ్ చేసిన వారిలో కేజే కుమార్ దంపతులు కూడా ఉన్నారు. అయితే రోజా వ్యతిరేక నేతల్లో అందరూ వైసీపీని వీడినా ఆ దంపతులు మాత్రం జగన్‌పై అభిమానంతో పార్టీలోనే కనసాగుతూ వచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కెజె కూమార్ భార్య శాంతి ఏకంగా నగరికి శని వదిలి పోయిందని సెల్ఫీ వీడియో పెట్టడం కూడా అప్పట్లో సంచలనం రేపింది. ఆ క్రమంలో పార్టీ సమావేశంలో రోజాకు మద్దతుగా చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విజయానందరెడ్డి కూడా మాట్లాడటంతో ఇప్పుడు కుమార్ దంపతులను సస్పెండ్ చేశారంట.అలాగే చిత్తూరులో కూడా తనకు వ్యతిరేకంగా పనిచేసాడని పెద్దిరెడ్డి అనుచరుడు మొదలియార్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ అయిన బుల్లెట్ సురేష్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారంట.. వారితో పాటు మరికొంత మంది పెద్దిరెడ్డి అనుచరుల పేర్ల లిస్టును కూడా పార్టీ ఆఫీసులో సమర్పించారంట. వారి విషయంలో కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.మరో వైపు పలమనేరు మాజీ ఎమెల్యే వెంకటేగౌడ కూడా తనకు కో అపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రెడ్డెమ్మ తో పాటు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎన్నికలలో సహాకరించలేదని జగన్ ఫిర్యాదు చేశారంట. అయితే వీరిలో రెడ్డెమ్మది పెద్దిరెడ్డి వర్గం కాగా శ్రీనివాసులు మాత్రం భారతి సిఫార్సుతో పదవి తెచ్చుకున్న వ్యక్తి .. కుప్పంతో పాటు రాష్ట వ్యాప్తంగా చంద్రబాబుకు సింపతీ ఇమేజ్ పెరగడానికి సెంథిల్ లాంటి వ్యక్తులు వ్యవహారించిన తీరు కారణమని పార్టీ సమావేశంలో చర్చించుకున్నారంట.అయితే జిల్లాలో ఒవర్ యాక్షన్ చేసి పార్టీ ఇమేజ్ దెబ్బతీసిన వారిలో ఎక్కువ మంది పెద్దిరెడ్డి అనుచరులు ఉన్నారని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారంట. తిరుపతిలో టీటీడీ మాజీ సభ్యుడు ,పెద్దిరెడ్డి అనుచరుడు అయిన పోకల అశోక్ కూమార్ వర్గానికి చెందిన వారు జనసేనకు అనుకూలంగా పనిచేశారని అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయంటున్నారు. అందుకే పార్టీ సలహాదారులు ,సీనియర్లు అంతా కలిసి జిల్లాలో పార్టీ పునర్నిర్మాణ బాధ్యతను పెద్దిరెడ్డి మీదాపెట్టాలని నిర్ణయించారంట.వల్ల పార్టీ నష్ట పోయిందే వారే పార్టీని సెట్ చేయాలని జగన్ పేర్కొన్నట్లు తెలిసింది. అందుకే పెద్దిరెడ్డి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారంట .. అదే సమయంలో జూనియర్ అయిన చెవిరెడ్డికి కీలకమైన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం కూడా ఇప్పుడు పార్టీలో చర్చగా మారింది .. కేవలం పెద్దిరెడ్డి స్థాయిని తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నారని అంటున్నార ..మొత్తం మీదా ఓటమి పాలైనా పార్టీలో తమదే పైచేయి అని రోజా, చెవిరెడ్డిలు నిరూపించుకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే మాట్లాడకుండా ఉండలేని రోజాకు పార్టీ అధికార ప్రతినిధి పదవి ఇవ్వక పోవడం కూడా అమెను గీత దాటవద్దని హెచ్చరించడానికే అంటున్నారు? ఇటీవల వరద ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడ సహాయక చర్యల గురించి మాట్లాడిన రోజా.. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అయితే వారిపై రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీకి మైనస్‌గా మారాయని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఆ నోటి దూకుడు కారణంగానే రోజాకు అధికారప్రతినిధి పదవి దూరమైందంటున్నారు. మరోవైపు చంద్రబాబు కుటుంబంపై విమర్శలు చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యుడు బియ్యం మధుసూదన్‌రెడ్డితో పాటు మిగతా నాయకులను సైలెంట్ గా ఉండమని పార్టీ పెద్దలు హెచ్చరించారంట. మొత్తం మీదా పెద్దిరెడ్డిని జిల్లా పార్టీ బాధ్యతలకు పరిమితం చేయడంపై అయన అనుచరులు సీరియస్ గా ఉన్నారంట. మొత్తానికి అలా సాగిపోతుంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ రాజకీయం

# మహమ్మద్ ప్రవక్త సందేశం మానవాళికి హితోపదేశం



## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ



విభారే న్యూస్. సెప్టెంబర్ 16. కర్నూల్ ప్రతినిధి మహమ్మద్ ప్రవక్త సందేశం సర్వ మానవాళికి హితోపదేశాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పరిగెల మురళి కృష్ణ గారు అభిప్రాయపడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ మాజీ చైర్మన్ మహమ్మద్ నూర్ అధ్యక్షతన సిటీ మైనార్టీ సెల్ మాజీ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రి గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మురళీకృష్ణ గారు మాట్లాడుతూ క్రీస్తుశకం 570లో అరబ్ దేశంలోని మక్కా నగరంలో ఖురైషు వంశంలో హజరత్ అబ్దుల్లాహ్, బిబి అమీనా దంపతులకు పుట్టిన మహమ్మద్ కాలగతిని మార్చిన శూరుడనీ, మూడ జనాన్ని మహా జ్ఞానులుగా మార్చగలిగిన అద్వితీయ సంస్కర్త అని, మహమ్మద్ అందించే ఏకైక అల్లాహ్ తో ఆధ్యాత్మిక విప్లవం ఊపందుకుందని మహమ్మద్ ప్రవక్త పసితనంలోనే తండ్రిని, తల్లిని కోల్పోయిన బంధు జనాల ప్రేమ వాత్సల్యాలను చురగొన్నారని, మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజుని ప్రశాంతంగా జరుపు కోవడం ఆయన సందేశాన్ని ప్రజలకు అందించడమే నిజమైన పండుగ అని మహమ్మద్ ప్రవక్త గారు ఇతరులకు సహాయం చేయండి కానీ చెడు చేయవద్దు అన్నాడని ఆయన సందేశాన్ని మనం పాటించి ప్రజల వద్దకు తీసుకొని వెళితేనే నిజమైన పండుగని ప్రవక్త గారిని మనం గౌరవించిన వారమవుతామని కాంగ్రెస్ పార్టీ శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వానికి కట్టుబడి ఉంటుందని సర్వ మతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటే అని కొన్ని పార్టీలు ముస్లింలకు వ్యతిరేకంగా బిజెపి ప్రవేశ పెట్టే ఏ బిల్లు కైనా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తారని బిజెపిని వ్యతిరేకించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, దేశానికి మంచి జరగాలని మనమందరం దేవుని ప్రార్థించాలని అలాగే ముస్లిం పెద్దలందరికీ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలుపు తున్నామని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని మీకందరికీ హృదయపూర్వక నమస్కారములు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మురళీకృష్ణ గారు తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి మూలింటి మారెప్ప గారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సూక్తులు సమాజానికి ఆదర్శమని తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి కార్యక్రమం ఏ రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో చేయలేదని కానీ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని మహమ్మద్ ప్రవక్త సూక్తులు మానవాళికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పండుగ సందర్భంగా మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప గారు మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు, ముస్లిం మత పెద్ద హజరత్ సయ్యద్ షా అబుల్ లతీఫ్ మొయినుద్దీన్ ఖాద్రి కాంగ్రెస్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న, దామోదరం రాధాకృష్ణ, ఎస్సీ బజారన్న, చంద్రశేఖర్, అనంతరత్నం, లాజరస్, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుర్ రెహమాన్, సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రి, షేక్ ఖాజా హుస్సేన్, రియాజుద్దీన్, షేక్ మాలిక్, రజాక్ వలి, వశీ భాష, వసిం, అబ్దుల్ హై, మిన్నెల్ల హుస్సేన్, అబ్దుర్ రెహమాన్, మిర్జాఖాద్రి, నూర్ అహ్మద్, మక్బూల్ సుబ్రహ్మణ్యం, ఆనందం, ప్రతాప్, అభి నాయుడు మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏవి సుజాత, కరుణమ్మ, పి సావిత్రి పద్మావతి, నాగేశ్వరి మొదలగువారు పాల్గొన్నారు.

# బీసీ కులగణనకు తేదేపా కట్టుబడి ఉంది

## -: బీసీ భవన్ సందర్శన కార్యక్రమంలో కర్నూలు ఎంపి నాగరాజు వెల్లడి

విభారే న్యూస్ కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 16: బీసీ కుల గణన కు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు చెప్పారు. సోమవారం స్థానిక బి క్యాంపులోని బీసీ భవన్ ను ఎంపీ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ బీసీ కుల గణన కార్యరూపం దాల్చితే చట్ట సభల్లో బీసీల ప్రాధాన్యత పెరుగు తుందన్నారు. తెదేపా ప్రభుత్వం లోనే రాజకీయంగా, ఆర్థికంగా బీసీ లు అభివృద్ధి చెందుతున్నారని గుర్తు చేశారు. అందుకు తనను ఒక ఉదాహరణగా చెప్పుకొచ్చారు. బీసీ నేతల సహకారంతోనే తాను కర్నూలు ఎంపీగా విజయం సాధిం చానని, వారి పాత్ర మరువలేనిదని కొనియాడారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో నూతన బీసీ భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించడంతో పాటు రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభు త్వం బీసీ భవన్ నిర్మాణాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. తిరిగి అధికారం చేపట్టిన తెదేపా ప్రభుత్వం నూతన బీసీ భవన్ నిర్మాణంతో పాటు పాత భవనానికి కూడా మరమ్మతులు చేపట్టి పున రుద్ధరిస్తామన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని విమర్శిం చారు. బీహార్ రాష్ట్రం తరహాలో బీసీ కులగలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కుల గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థ లకు ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు చెప్పిందని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల గణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ సంఘం నాయకులు వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడు తూ బీసీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెన్ను దన్నుగా ఉన్నారని చెప్పారు. పరీక్ష లకు పోటీపడుతున్న బీసీ యువత కు కోచింగ్ సెంటర్, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కొరకు కృషి చేయాలని ఎంపీ నాగరాజును ఆయన కోరారు. అనంతరం నూతన బీసీ భవన్ కు కేటాయించిన స్థలా న్ని బీసీ సంఘం నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమం లో బీసీ సంఘం నాయకులు మురళి మనోహర్, రామకృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ హేయమైన చర్య

## పులివెందుల కళాశాల సీట్లను నిరాకరించడం ప్రభుత్వ అవగాహన రాహిత్యం

## సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల రద్దు హామీ ఏమైంది

నంద్యాల సెప్టెంబర్ 16 ప్రభుత్వ వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను హక్కుగా అందించాల్సిన భాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తన భాధ్యతను మరిచి ప్రయివేటుకు వైద్యవిద్య పట్టం కట్టడం దుర్మార్గమని అన్నారు. కేంద్రంతో సంప్రదించి 5 కళాశాలలకు అనుమతులు తీసుకురావల్సిన ప్రభుత్వం పులివెందులకు వచ్చిన 50 సీట్లు కూడా వసతులు కల్పించలేమని రాష్ట్ర ప్రభుత్వమే ఎన్ఎంసికి లేఖ రాయడం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క పాడేరుకే 50 సీట్లు వచ్చాయని, మిగిలిన 4 కళాశాలలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఓపి ఇచ్చి ఉంటే అనుమతులు లభించి ఉండేవని అభిప్రాయపడ్డారు. 700 సీట్లు ప్రభుత్వ నిర్లక్ష్యపు చర్య వలన కోల్పోయాం అని తెలిపారు.




ఇది కేవలం వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయాలనే దుర్మార్గపు అలోచల నుండి చేస్తున్న చర్యగా భావిస్తున్నామని తెలిపారు. ప్రయివేటీకరణ జరిగితే ఎంతో మంది పేద మరియు మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతుందని అన్నారు. రిజర్వేషన్ల ఊసే ఉండదని తద్వారా వెనకబడిన తరగతుల విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఉచిత వైద్య సేవలు కూడా పేద ప్రజలకు అందవని ఆవేదన వ్యక్తం చేసారు. సబ్ గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన సెల్ఫ్ ఫైనాన్స్ పద్ధతిపైన తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో రద్దు చేస్తామని ప్రకటించారు కానీ ఇచ్చిన హామీపైన ఎందుకు నోరు మెదపడం లేదని వాపోయారు. అధికారంలోకి రాకముందు ఒక మాట వాచ్చాక వాటి ఊసెత్తకపోవడం కూటమి ప్రభుత్వపు వైఖరిగా ఉందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం వైద్య విద్య ప్రయివేటీకరణ ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ఎంసికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని, సెల్ఫ్‌ఫైనాన్స్ విధానాన్ని రుద్ద చేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి, ఉచిత వైద్య విద్యను అందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐనాయుకులు హుస్సేన్ రఫీ హర్ష తదితరులు పాల్గొన్నారు

# ఎన్. ఎండి.ఫిరోజ్ పై దాడి పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యానికి నిదర్శనం.

నంద్యాల సెప్టెంబర్ 16 నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. న్యాయశాఖ మంత్రివర్యులు. శ్రీ ఎన్ఎండి ఫరూక్ గారి తనయుడు. ఎన్ఎండి ఫిరోజ్ గారిపై గత రాత్రి వారు వెళుతున్న కాన్వాయ్ పై దుండగులు దాడి చేయడం పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యానికి నిదర్శనమని. వారిపై దాడి చేసిన దుండగులను పోలీస్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్. వారిపై జరిగిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా ప వారుమాట్లాడుతూ. నంద్యాల జిల్లా కేంద్రం అయినప్పటి నుండి పట్టణ పరిసర ప్రాంతాలలో పదుల సంఖ్యలో హత్యలు. దోపిడీలు దొంగతనాలు జరుగుతున్న వాటిపై పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టకపోవడంతో న్యాయశాఖ మంత్రి కుమారుని కి రక్షణ లేకుండా పోయిందని. విమర్శించా రు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్ పట్టణంలో పలు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశలో ముందుకు పోతుంటే ఓర్వలేని వారు ఇలాంటి దాడులకు తెగబడడం దుర్మార్గమైన చర్యని పార్టీలో అంతర్గత సమస్యలుంటే రాష్ట్ర పార్టీ నాయకత్వంలో చర్చించాలి తప్ప ఇలాంటి దాడులకు పూను కోవడం విచారకరమని అన్నారు.




జిల్లా పోలీసు అధికారులు. ట్రాఫిక్ నిబంధన లంటూ రోడ్డుపైన జీవిస్తున్న వ్యాపారస్తులను. ఆటో కార్మికులను. వేధించడమే తప్ప పట్టణంలో పలు ప్రాంతాలలో నాటు సారాయి. గంజాయి. మట్కా. రౌడీ షీటర్లు దౌర్జన్యాలు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని నియంత్రించడంలో వైఫల్యం చెందారని ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు నంద్యాల జిల్లాలో భయ భ్రాంతులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టి జిల్లాలో ప్రశాంత వాతావరణ నెలకొల్పి ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూసేందుకు కృషి చేయాలని పై నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్ అతలాకుతలం

## ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న గంగానది

లక్నో,సెప్టెంబర్16(: ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్ అతలాకుతలమవుతుంది. రాష్ట్రంలోని నదులు గంగా, శారదా, గాగ్రా తదితర నదులు ప్రమాదకర స్థాయిని మించి పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా శనివారం మీరట్‌లోని మూడంతస్తుల భవనం కుప్ప కూలిన ఘటనలో 10 మంది మరణించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని జిల్లా మేజిస్ట్రేట్ దీపక్ మీనా వివరించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో నీట మునిగి మరో నలుగురు మృతి చెందారని తెలిపారు. ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఇక బుదాన్‌లో గంగా నది ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తుంది.

# దాడులు చేయడం నంద్యాల ప్రజలు ఫ్యాక్షనిజాన్ని సహించరు

## నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్




నంద్యాల సెప్టెంబర్ 16నంద్యాలలో తనపై జరిగిన దాడి యత్నం సంఘటన దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలను మా కుటుంబం కాని, పట్టణ ప్రజలు కానీ సహించరని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తనయుడు, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. తనపై జరిగిన దాడి పైన సోమవారం టిడిపి కార్యాలయం (రాజ్ థియేటర్లో) ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎండి ఫిరోజ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో టిడిపిలోని మరో వర్గానికి చెందిన తమ నాయకుడి ఫోటో లేదని తనకు పదే పదే ఫోన్ చేస్తూ బెదిరింపులకు దిగారని తెలిపారు. ఆఫీస్ నుండి సాయంత్రం తాను బయటకు వెళ్తున్న సందర్భంగా ఎంఆర్ రెడ్డి అనే వ్యక్తి వాహనాన్ని ఆపి దాడికి ప్రయత్నించగా అక్కడున్న తమ అనుచరులు అడ్డుకున్న రన్నారు. నంద్యాల ప్రశాంత వాతావరణం కలిగిన పట్టణంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదని, తనకు సంబంధం లేని విషయాల్లో నన్ను లాగొద్దని ఫిరోజ్ అన్నారు. ఏమైన ఉంటే ఆఫీస్ వద్దకు రమ్మన్నానని, ఫ్లెక్సీలో నాయకుడి ఫొటో లేకుంటే నాకు సంబంధమేంటని, అది టీడీపీ కార్యక్రమం కూడా కాదన్నారు. జనసేనకు సంబందించిన కార్యక్రమం, వాళ్ళ నాయకుడి ఫొటో ఫ్లెక్సీలో లేకుంటే నాపై దాడి చేస్తారా అని ఫిరోజ్ ప్రశ్నించారు. గ్రామాల్లో గ్రూపులు సహజమని, రాజకీయాల్లో ఉండగా తన గ్రూపున కాపాడుకోవలసిన బాధ్యత తమపై ఉంటుందన్నారు. అంత మాత్రాన దాన్ని వ్యక్తిగతంగా తీసుకొని దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. అనవసరం గా నంద్యాలలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టొద్దన్నారు. రౌడీయిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని నంద్యాల ప్రజలు ప్రోత్సహించారని పేర్కొన్నారు. దాడి చేసిన వారిని పోలీసులు పట్టుకొని విచారిస్తున్నారని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం

## గురు రాజ విద్యాసంస్థల ఛైర్మన్ దస్తగిరి రెడ్డి డైరెక్టర్ మొలాల్ రెడ్డి షేక్షావల్ రెడ్డి



నంద్యాల సెప్టెంబర్ 16 నంద్యాల పట్టణంలోని విద్యా సంస్థలు తరపున విజయవాడ వరద బాధితులకు భారీగా భారీగా సంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి విరాళాలు సేకరించి విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయము రెండు లక్షల 50 వేల రూపాయలు మరియు వెయ్యి మందికి 25 కేజీల బియ్యం ప్యాకెట్ అందిస్తున్నామని గురురాజా విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి డైరెక్టర్లు మొలాల్రెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు మా సమస్యల తరపున సహాయం చేయడము బాధ్యతాయుతమని తెలిపారు ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకోవడంలో ముందుండాలని మానవతా దృక్పథంతో వెలగాలని తెలిపారు అనంతరం మోలాల్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు విజయవాడకు శ్రీ భీం ప్యాకెట్లతో 2,50,000 సీఎం సహాయనిధికి అందజేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి సహాయనిధికి తమవంతుగా సహకారాలు అందిస్తామని తెలిపారు అలాగే మా బృందంతో విజయవాడ పట్టణంలో 1000 బియ్యం ప్యాకెట్లు 25 కేజీలతో వెయ్యి మందికి సరఫరా చేస్తామని తెలిపారు చెక్కు రూపంలో ఆర్థిక సాయం మా విద్యా సంస్థ తరపున అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ సహాయం చిన్నదైనప్పటికీ విజయవాడ వరద బాధితులకు ఉంటాయని అండగా ఉంటామని తెలిపారు దీనికి విరాళాలు అందించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు పేరుపేరునా అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది చైర్మన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# న్యూ సాఫ్ట్ వేర్.. ఒకటే క్లిక్

వరంగల్, సెప్టెంబర్ 16, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సరికొత్త సాఫ్ట్ వేర్ అస్త్రంతో సైబర్ నేరగాళ్లకు చెక్ పెడుతోంది. దేశవ్యాప్తంగా ఎక్కడ నేరం జరిగినా నిందితుడి ఆచూకీ తెలుసుకోవడం సహా.. అతనికి సంబంధించిన సమాచారం పూర్తిగా తెలుసుకునేలా సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటున్నారు. సైబర్ నేరాల దర్యాప్తులో టీజీసీఎస్‌బీ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఈ క్రమంలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రత్యేక అవార్డును సైతం ప్రకటించింది. 'సైకాప్స్' పేరుతో చేసిన ప్రయోగం మంచి ఫలితాలు ఇస్తుండడంతో ఇదే తరహా టూల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పోలీసులు చర్యలు చేపట్టారు. సాంకేతికత పెరిగే కొద్దీ కొత్త కొత్త పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ఏడాది తొలి 6 నెలల్లోనే రాష్ట్రంలో 10 వేలకు పైగా కేసులు నమోదు కావడం ఆందోళన కలిగించింది. నిందితులు ఇతర దేశాలు, రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతుండడంతో వారిని కనిపెట్టడం అధికారులకు సవాల్‌గా మారింది. దీన్ని అధిగమించేలా సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త సాఫ్ట్ వేర్‌ను రూపొందించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190